విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
శనివారం 10, ఆగస్టు, 2024

అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టర్ : విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన "అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం"పై దాడి చేసి ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కార్యవర్గం డిమాండ్ చేసింది. విగ్రహం మీద ఉన్న నామ ఫలకం (నేమ్ ప్లేట్లు) విరగ్గొట్టడాన్ని తీవ్రంగా ఖండించింది. శుక్రవారం అంబేద్కర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బొద్దు కళ్యాణ్ రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దాడి చేయడం దారుణం అన్నారు. విగ్రహం పై ఉన్న నేమ్ ప్లేట్ని తొలగించేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే జరగడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి జెవి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భద్రత కల్పించక లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కమిటీ సభ్యులు గౌతమ్ బాబు, బి.రాజు హరి, తాడి కాంతారావు, రైల్వే టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి బోనెల రాజు, గాటాడి జగ్జీవన్ రావు, ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి జి.జగ్జీవన్ రావు, తాడి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో నిరసన

విశాలాంధ్ర - మల్కాపురం : క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఈరోజు కళ్యాణ ఆస్పటల్ ఎదురుగా ఉన్న హెచ్పిసిఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి కాండ్రేగుల సత్యాంజనేయ ఏఐటియుసి రాష్ట్ర నాయకులు మరియు ఏఐటియుసి జిల్లా నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ మరియుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు మరియు సత్తిబాబు మరియు సిఐటియు నాయకులు జగ్గు నాయుడు మరియు లక్ష్మి మూర్తి మరియు పెంటారావు తదితరులు పాల్గొని మాట్లాడినారు కాంట్రాక్ట్ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి మరియు ప్రతి కాంటాక్ట్ కార్మికునికి కనీసం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి ప్రతి కాంటాక్ట్ కార్మికులకి పిఎఫ్ మరియు ఈఎస్ఐ సక్రమముగా అమలు చేయాలి రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలి అని అఖిలపక్ష కార్మిక నాయకులు మాట్లాడినారు.

బంగ్లామెట్ట పాఠశాలకు నోటు పుస్తకాల వితరణ

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టకు ఒకటవ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి పాఠశాల విద్యార్థులకు సుమారు పదివేల రూపాయలు విలువైన నోటు పుస్తకాలు, నేప్కిన్లు అందజేశారు. తమ్మిన సూరిబాబు మూడు వాటర్ టిన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పాఠశాల అభివృద్ధి పథంలో నడిపించుటకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భువనేశ్వరి, సూరిబాబు విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా గరే చంద్రమౌళి, గరే సదానందలు పాఠశాల విద్యార్థులకు ప్రతినెల స్కాలర్షిప్ రూపంలో డబ్బులు అందజేస్తామని మాటిచ్చారు. చదువులో బాగా రాణించే విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో డబ్బులు అందజేస్తామని తెలియజేశారు. ఇంతమంది పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు తమ పాఠశాల తరపున దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల, వైస్ చైర్మన్ పందిరి ప్రవీణ్ కుమార్, కో ఆప్టెడ్ సభ్యులు తమ్మిన సూరిబాబు, తమ్మిన అశోక్ పందిరి తారకాష్, ప్రీతమ్, కొప్పల కృష్ణ ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులు

విశాలాంధ్ర - తగరపువలస : సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం సిపిఎం పార్టీకి, బెంగాలీ ప్రజలకి తీరని లోటని భీమిలి సీపీఎం పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. స్థానిక చిట్టివలస సిఐటియు ఆఫీస్ వద్ద సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా 2001 నుండి 2011 వరకు 11 సంవత్సరాలు పాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేమని కొనియాడారు. నిరాడంబరమైన జీవితాన్ని ఆయన గడిపారని కార్మికుల పేద ప్రజలు మేలుకోసమే ఆయన జీవితం అంతా కృషి చేశారని ఎంతోమంది రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీకి చివరి వరకు సేవలు అందించారని అందరూ స్మరించుకున్నారు. ఈ సంతాప సభ భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నర్సింగరావు, కే.నాగరాణి, భాగమలక్ష్మి, ఎస్.అప్పలనాయుడు ప్రజా సంఘాలు ముఠా ఆటో సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌లో నూతన స్కిల్ ఓరియంటెడ్ కోర్సులు ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఓఓ సౌమ్య రంజన్, సీనియర్ అడ్వైజర్ సుబ్బారావు సమక్షంలో (బి.కాం) డిగ్రీ మూడవ సంవత్సరంలో ప్రతి విద్యార్థికి దాదాపు లక్ష రూపాయలు స్టైఫండ్ వచ్చే అవకాశం ఉన్న అప్రెంటిసిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాంని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో భాగంగా ప్రవేశ పెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఈ ఫ్లోరా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బి.కాం, బిఎస్ఎఫ్ఐ కోర్సు కు అనుమతుల పొందిన 8 కాలేజీల ప్రతినిధులు ఎన్.సుగుణ, డైరెక్టర్ ఆఫ్ ఆదిత్య గ్రూప్ హైదరాబాద్ కన్సల్టెంట్ నగేష్, ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ టి.థియోఫిలోస్, ఫణి కుమార్, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ కామర్స్, సి ఆర్ రెడ్డి కాలేజ్, ఏలూరు, ఎన్.సుశీల భారతి, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ కాలేజ్ చిత్తూరు, వి.రమేష్ కృష్ణ, డిపార్ట్మెంట్ ఆఫ్ కవర్స్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రాజమండ్రి, కె.శ్రీనివాసరావు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, పిబిఎన్ గవర్నమెంట్ కాలేజ్ మొదలగు వారు పాల్గొని ఎంఓయు చేసుకున్నారు. సెక్టర్ స్కిల్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ఆంధ్ర యూనివర్సిటీ సంయుక్తంగా ఈ కోర్సులను రాష్ట్రంలో పది కాలేజీలకు మాత్రమే కేటాయించగా, విశాఖ పట్నంలో ఈ కోర్సు ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో మాత్రమే ఉందని కళాశాల సెక్రటరీ టి.థియోఫిలాస్ తెలిపారు. సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ఎంఓయు కొరకు ఆదర్శ్ డిగ్రీ కళాశాలకు వచ్చిన ప్రతినిధులు అందరిని కళాశాల సెక్రటరీ టి.థియోఫీలస్ మెమెంటోలతో సత్కరించారు.

ఆర్థిక సంక్షోబానికి దారితీస్తున్న యుద్ధాలను నివారించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పశ్చిమాసియాలో యుద్ధ వాతా వరణం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఐక్యరాజ్య సమితి చొరవ చూపిం చాలని, సామ రస్యంగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఇస్కాఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇస్కాఫ్ కార్యదర్శి జే వి ప్రభాకర్ మాట్లాడుతూ అణు యుద్ధం జరగడం వల్ల లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, దాని ప్రభావం ఇప్పటికీ ఉందని జేవి ప్రభాకర్ అన్నారు. 1945 లో హిరోషిమా, నాగసాకి లో ఆగస్టు 6 ,9 తేదీల్లో రెండు చోట్ల జరిగిన అణు బాంబు ప్రయోగం వల్ల ఒకచోట నాలుగు లక్షల మరోచోట రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. యుద్ధాలు జరగకుండా ఐక్యరాజ్యసమితి గట్టి ప్రయత్నం చేయాలన్నారు . ఇజ్రాయిల్ పాలిస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధానికి అమెరికా కొమ్ము కాస్తుందని ఆరోపించారు దీనివల్ల లక్షలాది మంది బాధితలు నిరాశ్రయులయ్యారన్నారు. ఇప్పటికీ వారంతా టెంటుల్లో నివసిస్తున్నారు అన్నారు. ఆయుధ వ్యాపారం కోసమే యుద్ధాలను అమెరికా ప్రోత్సాహిస్తుందన్నారు. ఉక్రెయిన్ రష్యా మధ్య యుద్ధం మొదలై రెండేళ్లు కావస్తుందని, ఎంతో మంది చిన్నారులు, మహిళలు మృత్యువాత పడ్డారని, ఆసుపత్రులు సైతం నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల వల్ల ఆర్థిక సంక్షోభం తలెత్తి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు లక్షలాది మంది శరణార్థులుగా మారి శిబిరాల్లో జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి అధ్యక్షులు. కళ్యాణ్‌రావు, గౌతమ్ బాబు సత్యనారాయణ, పలువురు యువకులు పాల్గొన్నారు.

వేంకటాద్రిపై గరుడాళ్వార్‌కు పంచామృత అభిషేకం



విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా ప్రఖ్యాతిగాంచిన పెందుర్తి వేంకటాద్రిపై శ్రావణమాసపూజలు వైభవంగా జరుగు తున్నాయి. శ్రావణ మాసంలో మొదటి శుక్రవారం లక్ష్మి అమ్మవారికి, గరుడ పంచమి సందర్భంగా గరుడాళ్వార్ కు పంచామృత అభిషేకం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకం అనంతరం, స్వామివారి దర్శనభాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయప్రదానార్చకులు మహర్తి రామానుజాచార్యులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతీరోజు స్వామి, అమ్మవార్ల వేడుకలు వైభవంగా జరుగుతాయని, భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు కార్మికులకు వ్యతిరేకం

విశాలాంధ్ర - విశాఖ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చి వేసి, 4 కార్మిక కోడ్‌లను తీసుకొచ్చిందని, ఇవి యాజ మాన్యాలకు అనుకూలంగా, కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జగదాంబ జంక్షన్ వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, సిఐటియు కోశాధికారి ఎస్ జ్యోతీశ్వర రావు ఏపీ ఎఫ్ టి యు నాయకులు కే.దేవ, ఏపీ రైతు సంఘం నాయకులు గండి నాయన బాబు, ఏఐటీయూసీ నాయకులు షేక్ రెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చట్టాల వల్ల సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న సుమారుగ 50 కోట్ల మంది కార్మికులు తీవ్ర నష్టం జరుగు తుందని అన్నారు. పెట్టుబడుదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు, భూస్వాములకు లబ్ధి చేకూరే విధంగా పని గంటల్లో మార్పు తెచ్చిందని విమర్శించారు. ఈ మార్పు వల్ల ఇప్పటికే కర్నాటక ప్రభుత్వం 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఫిక్స్ డ్ టెర్మ్ ఎంప్లాయ్ మెంట్ పేరు మీద కార్మికులు పర్మినెంట్ కాకుండా అడ్డుకుంటున్నదని విమర్శించారు. హిందూస్థాన్ షిప్ యార్డ్‌లో ఫిక్స్ డ్ టెర్మ్ ఎంప్లాయిమెంట్ అమలు చేయటం వల్ల 400 మంది కార్మికులు పర్మినెంట్ కాకుండా ఉండిపోయారని తెలిపారు. రైల్వేలో అప్రెంటీస్ పద్దతి తీసుకువచ్చారని చెప్పారు. దీని వలన పర్మినెంట్ పర్మినెంట్ కార్మికులు రిక్రూట్ మెంట్ సాధ్యంకాదని అన్నారు. రక్షణ రంగంలో అగ్నిపథ్ తీసుకువచ్చి యువకుల శక్తిని చేశారన్నారు. అనేక పరిశ్రమల్లో ఈ చట్టాల్లో సమూలమైన మార్పులు చేస్తున్నారని చెప్పారు. పెద్ద దుకాణాల్లో, హాస్పిటల్స్‌లో 12 నుండి 14 గంటలు పని చేయవలసి వస్తున్నదని అన్నారు. కార్మికులకు కూర్చునేందుకు అవకాశం ఉండదని అన్నారు. మహిళా కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ ఆటో వర్కర్స్, మోటార్ కార్మికులు ఈ చట్టాలు వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. స్కీమ్ వర్కర్లు పర్మినెంట్‌కి నోచుకోవడం లేదని విమర్శించారు. బిహెచ్ఇఎల్ లాంటి భారీ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినా యాక్సిడెంట్ రిపోర్టులు రాయడం లేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలే దీనికి ప్రధాన కారణమని విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా నిరసన, వ్యతిరేకతను తెలియజేస్తున్నామని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహాత్మగాంధీ నాయకత్వంలో 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కావాలన్న డిమాండ్ తో దేశవ్యాప్తంగా ఉద్యమం జరిగిందని చెప్పారు. ఈ ఉద్యమంలో లక్షలాది మంది జైలు పాలయ్యాలని తెలిపారు. సుమారు 40వేల మంది మరణించారని అన్నారు. అయినా ఉద్యమం ఆగలేదని చెప్పారు. బిజెపి ముఖ్య నాయకులు సావర్కర్ ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించారని విమర్శించారు.

ఎస్సీ ఎస్టీలకు 15 శాతం నిధులు కేటాయించాలి

దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టర్ : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో దళితులు పట్ల వివక్ష చూపిస్తుందని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ప్రాతిపదికన అయినా 15% బడ్జెట్ లో కేటాయించాల్సి ఉండగా పూర్తిగా కోత విధించిందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ అన్నారు. కేంద్ర దళిత వ్యతిరేక బడ్జెట్ కు అఖిల భారత నిరసన కార్యక్రమం సీఐటీయూ కార్యాలయం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేవి ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌కు చివరి ప్రాతిపదికన కేటాయింపు చేశారని దుయ్యబట్టారు. 1980 నుంచి ఈ ప్లాన్ అమల్లో ఉందన్నారు. 51 లక్షల కోట్లు బడ్జెట్లో 15 శాతం వాటా ప్రకారం 7.5 లక్షల కోట్లు రావాల్సి ఉండగా, 2.5 లక్షల కోట్లే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో సబ్ ప్లాన్ అమలు చేయాలని, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. దళితుల అభివృద్ధి గురించి కనీస ఆలోచన చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం దళితులను చిన్న చూపు చూస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం 41ఏ నోటీసు ఇచ్చి కేసులు మంజూరు చేయడం దారుణం అన్నారు. చట్టాన్ని సవరించి తప్పనిసరి అరెస్టు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అరెస్టు నుంచి తప్పించుకోవడంతో అట్రాసిటీ యాక్ట్ నిర్వీర్యం అవుతుందన్నారు. దీని వల్ల భయం పోయి మరిన్ని కేసులు పెరిగిపోతున్నాయి అన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజులు మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సవరణలు చేసి అరెస్టు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ కార్యదర్శి రాంబాబు, కెవిపిఎస్ నుంచి సుబ్బన్న చిరంజీవి అంబేద్కర్ మెమోరీ సొసైటీ అధ్యక్షులు కళ్యాణ్రావు గౌతం బాబు, టీ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో డబ్బులడిగితే ఫిర్యాదు చేయండి

సూపరిటెండెంట్ డాక్టర్ శివానంద్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కేజీహెచ్లో ఇక లంచాలకు తావు లేదని ఇందుకు పాల్పడేవారిపై క్రమశిక్షణా చర్యలు తీసు కొంటామని కేజీహెచ్ సూప రింటెండెంట్ డాక్టర్ కె..శివానంద హెచ్చరించారు. మహా రాణిపేటలో గల కేజీహచ్ లో గల తన ఛాంబర్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీ హెచ్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని. డాక్టర్లు, రోగుల మధ్య అనుబంధం పెరిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోగులు ఆస్పత్రిలో పడుతున్న ఇబ్బందులు మీద ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో కలెక్టర్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రోగులు ఏ ఇబ్బందీ ఉన్నా 0891-2590100, 2590102 నంబర్స్ కి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ కింద మెడికల్ రికార్డ్స్ నమోదు వల్ల రోగులకు ఎంతో ఉపయోగం అన్నారు. రోగి ఆరోగ్య రికార్డు భద్రంగా వుంటుంది అన్నారు. రోగి ఐడి నంబర్ చెబితే డాక్టర్‌కి ఆరోగ్య చరిత్ర తెలుస్తుంది అన్నారు. రోగుల సహాయం కోసం ఎనిమిది కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఐసియూలో వుండే రోగి సమాచారం వారి కుటుంబానికి తెలిసేలా చేస్తున్నాం. బ్లడ్ రిపోర్ట్ కోసం రోగి వేచి వుండకుండా వాట్సప్ ద్వారా పంపే ఏర్పాటు చేస్తున్నాం. బర్త్, డెత్ సర్టిఫికెట్ కోసం కూడా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ఆధార్ కార్డు ద్వారా సర్టిఫికెట్ జారీ చేస్తాం అని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు కే జీ హెచ్ మీద చర్చ జరిగింది అన్నారు. మార్చురీ వద్ద మహా ప్రస్థానం అంబులెన్సు మొబైల్ ఫోన్ నంబర్ బోర్డులను ఏర్పాటు చేస్తాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతం ఆస్పత్రిలో రోజూ 2,800 వరకు ఓపి నమోదు అవుతుంది అన్నారు. పార్కింగ్ ఏరియా కోసం సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. ఓ పీ విభాగంలో ఎనిమిది మంది సిబ్బంది నీ మొబైల్ ఫోన్లలో అందుబాటులో వుంటారని, స్మార్ట్ ఫోన్లు లేని వారికి వో పీ చీటీలు సులభంగా జారీ అయ్యేలా చూస్తున్నాం అన్నారు. కేజీహెచ్ లో జన జనన మరణ ధ్రువపత్రాలు జారీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తున్నామని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో పేషంట్ విషయమై ఇద్దరు భార్యలు క్లెయిమ్ చేస్తున్నారని, ఆధార్ కార్డులు కూడా సక్రమంగా ఉండడం లేదని ఈ పరిస్థితులను చక్కదిద్ది అర్హులకు న్యాయం చేయదలచినట్లు స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ డిజిటలైజేషన్ మిషన్ ను అమలు చేస్తున్నామని రోగులు వివరాల డిజిటల్ నమోదు మొదలైందని దీనివల్ల ఏ రాష్ట్రంలోని ఏ ఆసుపత్రులలో అయినా డాక్టర్లకు రోగి ఆరోగ్య రికార్డు తెలిసే అవకాశం ఉంటుందని చెప్పారు. భౌతిక కాయాలు మూసుకెళ్లే మహాప్రస్థానం వాహనాల డ్రైవర్లు ఇన్చార్జులు, ఆఫీసర్ల నెంబర్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. కేజీహెచ్ కు క్యాజువాలిటీలో సంస్కరణ తీసుకొస్తున్నామని ఇతర సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. పరీక్షలు వివరాలు గూగుల్ సెల్ ఫోన్ లకు మెసేజ్ రూపంలో పంపిస్తామని వర్ణించారు దీనివల్ల సకాలంలో వైద్య సేవలు పొందే చెప్పారు. మూడు రాష్ట్రాల ఆరోగ్యప్రదాయనిగా భాసిలుతున్న కేజీహెచ్ లో రోగులకు మెరుగైన వైశ్యులు లక్ష్యంగా పనిచే ఆసుపత్రి హెల్ప్ డెస్క్ లను పెడుతున్నామని అలాగే, మరో ఎనిమిది కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆపరేషన్ థియేటర్లు ఇంటెన్సివ్ కేర్ సెంటర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కొట్టు గట్టిపడిన చేపట్టమన్నారు వాహనాలు రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నామని పిల్లల వార్డు పక్కన వాహన్లాల పార్కింగ్కు ఏర్పాటు చేశామని తెలి పారు. సంస్కరణలు అమలు చేస్తున్నామని ప్రతి రోగికి వైద్యం అందువలనదే తమ ఉద్దేశమని మరోవైపు ఆసుపత్రిలో ప్రతి వార్డును ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు ప్రారంభించామని శివానంద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆర్ ఏంఓ డాక్టర్ ధవళ భాస్కర రావు కూడా పాల్గొన్నారు.

వైభోపేతంగా కుంకుమార్చన

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న సింహవల్లి తాయర్ సన్నిధిలో మొదటి శ్రావణ శుక్రవారం కుంకుమార్చన పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారం నాడు మహాలక్ష్మిని పూజ చేయటం ద్వారా దీర్ఘ సుమంగలీ ప్రాప్తం చేకూరుతుంది. శ్రావణ మాసం ప్రతి శుక్రవారం నాడు మహిళలు భక్తి శ్రద్ధలతో మహాలక్ష్మిని పూజిస్తే సిరిసంపదలు వెల్లివిరుస్తాయని విశ్వాసం. మనకు ఉన్న ఆర్థిక సమస్యలు తొలగిపోవాలంటే శ్రావణ లక్ష్మిని పూజించాలని పండితులు అంటున్నారు.

ముగిసిన టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ స్థానిక నావల్ సైన్స్ టెక్నలాజికల్ లాబొరేటరీ, డి.ఆర్.డి.ఓ సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ జరిగింది. ఆర్.సి.ఐ. హైదరాబాద్ టీమ్ ఛాంపియన్ షిప్ విజేతలు గాను, ఎన్.ఎస్.టి.ఎల్ రన్నర్ గా నిలిచింది. ఈ వేడుకకు ఎస్.సి-జి ఆఫ్ శ్రీమతి రాజేశ్వరి దేవి అధ్యక్షత వహించారు. డైరెక్టర్, ఎన్.ఎస్.టి.ఎల్ తో పాటు టి.రాము, ఎస్.ఈ ఛైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ ఎం.నారాయణరావు, ప్రధాన కార్యదర్శి శ్రీమతి హెచ్. ఎం అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్ జ్యోతి గౌరవ అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.

శాంతినగర్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీకి కార్పొరేటర్ సేనాపతి అభినందనలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు, చినముషిడి వాడ సమీపంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా పేకేటి వరలక్ష్మి, అడపా నీలిమ ఎంపికయ్యారు. అలాగే సభ్యులు నియామకం పూర్తి చేశారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీకి స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు శుభాకాంక్షలు తెలియజేశారు. హై స్కూల్ అభివృద్ధికి పాటుపడాలని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కార్పొరేటర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఏయూ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజుకి ఏఐటీయూసీ అభినందనలు

విశాలాంధ్ర - విశాఖ : ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్. రాజుని ఏఐటీయుసీ విశాఖ జిల్లా సమితి ప్రతినిధి బృందం శుక్రవారం కలిసి అభి నందనలు తెలిపింది. 25 సంవత్సరాల పాటు ఆయన సైకాలజీ విభాగాధిపతిగా పని చేసారు. ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ విశాఖ జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతరావు, జె.డి.నాయుడు, షేక్ రెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ, పి.చంద్రశేఖర్ కలసి ఆయనకు అభినందనలు తెలిపారు.

ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ కొరకు అప్లికేషన్స్ తీసుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పేద నిరుపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు అవసరం మేరకు అడ్మిషన్లు తీసుకొని టెన్త్ ఇంటర్ వన్ సిట్టింగ్ ద్వారా ఉన్నత విద్యాభ్యాసం చేయుటకు అవకాశం ఉందని సింధూర ఎడ్యుకేషన్ అకాడమీ ప్రతి నిధులు తెలిపారు. ఈ మేరకు జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పెందుర్తి లోని ఆ అకాడమీ ప్రొఫెసర్ డికె రెడ్డి ఆధ్వర్యంలో నడుపుపడుతున్న ఇన్స్టిట్యూట్లో ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ కొరకు కోచింగ్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజ గౌడ్ యాత , ఎక్స్ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, విశాఖ అధ్యక్షుడు ,డబ్బేరు కుమారస్వామి, సూరిబాబు, శివకుమార్ ,సయ్యద్ ముస్తఫా పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9063648888 లో సంప్రదించాల్సిందిగా కోరారు.

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

మండల తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో బాకరుపాలెం గ్రామంలో సర్వేనెంబర్- 3 లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో కొంత మంది రైతులు అనధికారంగా మొక్కలు నాటడంపై రెవెన్యూ అధికారులు శుక్రవారం విఆర్ఓ, వీఆర్ఏలు సహాయం తో మొక్కలను తొలగించి, స్వాధీనం చేసు కున్నారు. అనంతరం ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనందపురం మండలంతాసిల్దార్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించినట్లయితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీఓ నెంబర్ 217 రద్దుతో మత్స్యకారులలో హర్షాతిరేకాలు

విశాలాంధ్ర - భీమిలి : మత్స్యకారుల జీవనశైలిని, దైనందిన జీవితాల్లో పెనుమార్పులకు కారణమైన జీఓ నెంబర్ 217ను రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయడం చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3 వ వార్డు అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. గత వైసిపీ ప్రభుత్వ పుణ్యమా అని 217 జీఓ ను అమలులోకి తీసుకువచ్చి కొన్ని వేల మత్స్యకారుల కుటుంబాల జీవితాలను అస్థవ్యస్థ%శీ% చేశారని అన్నారు. చెరువులు, రిజర్వాయర్లపై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకారులను నిట్టనిలువునా జగన్ రెడ్డి సర్కార్ చీల్చిందని దుయ్య బట్టారు. చేపల చెరువులను, రిజర్వా యర్లను స్థానిక మత్స్య కారులు లీజుకు తీసుకొని, ప్రభుత్వ నియ మావలి ప్రకారం పన్నులు చెల్లించి ఉపాధి చేసుకొనేవారని అన్నారు. కానీ మత్స్యకారుల పాలిట యమ పాసంగా తయారైన వైకాపా ప్రభుత్వం 217 జీఓ ను తెరమీదకు తెచ్చి పబ్లిక్ వేలం ద్వారా చెరువులను, రిజర్వాయర్లను పాడుకోవాలని చెప్పడంతో మత్స్యకారుల గుండెలు చిదిమేసినట్టు అయిందని అన్నారు. అదే జరిగితే బడాబాబుల దగ్గర మేము కూలీలుగానే ఉండాల్సిన పరిస్తులు వస్తాయని దయచేసి జీఓ నెంబర్ 217 ను రద్దు చేయాలని ఎంత మొత్తుకున్నా నాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్లే కూడా లేకపోయిందని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో జీవచ్చవంగా బ్రతికిన మాకు కూటమి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాకు పునర్జీవం పోశారని అన్నారు. మత్స్యకారులకు అండగా నిలబడే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి హృదయ పూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.

DOCUMENT LOST

I, **MUKKAMALA AMAR RAO, S/o. M. SRIHARI RAO.** RESIDING AT VISHNU HILL VIEW APARTMENTS, FLAT NO. 102, DOOR NO: 49-53-1/3/1, B.S. LAYOUT, VISAKHAPATNAM - 530013, HAVE LOST THE ORIGINAL TITLE **DOCUMENT NO. 5299/1993** OF S.R.O. GANDHINAGAR, VIJAYAWADA WHICH IS IN THE NAME OF MY MOTHER, **LATE MUKKAMALA JHANCY LAKSHMY,** WHILE TRAVELLING FROM **SRI. KANDALA SARWESWARA SASTRY** ADVOCATES, OFFICE IN 4TH LANE DWARAKANAGAR TO MY RESIDENCE AS GIVEN ABOVE ON 27-01-2024. POLICE COMPLAINT HAS BEEN LODGED VIDE NO. **MLD012400403594** IF FOUND PLEASE. **CALL 9246666429.**

బోటులకు ట్రాన్స్పాండర్‌ల వల్ల ఆపద సమయంలో మేలు జరుగుతుంది

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రతికూల,ఆపద సమయంలో మత్స్యకారుల ప్రాణ రక్షణకు వారి బోటులకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్పాండర్లు అమరిక ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మత్స్యరంగంలో స్పేస్ టెక్నాలజీ వినియోగంపై శుక్రవారం ఉదయం భారత మత్స్య పరిశోధన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 23న జరుగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు ముందస్తు కార్యకలాపాలలో భాగంగా ఈరోజు ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో రూపొందించిన ఈ ట్రాన్స్పార్డర్లు ప్రతి మోటరైజ్డ్ మరియు మేకనైజ్డ్ బోటు ఓనర్లు అందరూ వినియోగించాలని అన్నారు. ఈ ట్రాన్స్పొండర్లు ఉచితంగా భారత ప్రభుత్వం అందరికీ అందించడం జరుగుతుందని యజమానులందరూ దీనికోసం మత్స్యశాఖ సహకారంతో వారి బోటులకు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వాతావరణం మరియు చేపల పెంపకానికి సంబంధించిన సమాచారాన్ని ఇది అందిస్తుందని, తుఫాను హెచ్చరిక జారీ చేయబడితే మరియు వారికి సమాచారం పంపవలసి వస్తే, అది ఈ పరికరం ద్వారా చేయవచ్చని తెలిపారు. పడవ లోపల అమర్చిన బజర్ నొక్కడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మత్స్యకారులను అప్రమత్తం చేయడానికి ఉపయోగించవచ్చునని వివరించారు. మత్స్యకారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నిర్వహిస్తున్న కార్యకలాపాలు సామాన్య ప్రజలకు మేలు కలిగేలా చేస్తున్న కృషిని అందరూ అభినందించాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధనలు లేకపోతే అభివృద్ధిలో వెనుకపడతామని తెలిపారు. కోవిడ్ సమయంలో మన శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి రూపొందించిన వ్యాక్సిన్ వలన మనతో పాటు ఎన్నో దేశాలకు సరఫరా చేశామని గుర్తు చేశారు. ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డి. బామిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈరోజు మత్స్యకార సోదరులకు ఉచితంగా అందించనున్న ట్రాన్స్పాండర్ల వినియోగంపై బోటు యజమానులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా ఎస్ఎంఎస్ సంకేతాలు, అత్యవసర సంకేతాలు, సముద్ర సరిహద్దులు మొదలగు వివరాలు పొందవచ్చని అన్నారు. జాయింట్ డైరెక్టర్ ఫిషరీస్ జి.విజయ మాట్లాడుతూ ప్రతి బోటు యజమాని ఈ ట్రాన్స్పాండర్‌ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా వేట సమయంలో ఎక్కడ ఉన్నా ఎటువంటి ఇబ్బందులు కలిగిన దీని ద్వారా సహాయ సహకారాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఫిషరీస్ సైంటిస్ట్ జీవీపి ప్రసాద్, అవెంటల్ సీనియర్ ఇంజనీర్ గజానం ప్రసాద్ యాదవ్, సైంటిస్ట్ డిసాక్ అహ్మదాబాద్ జి.సాయి రామకృష్ణ, బోట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, మత్స్యకార సోదరులు, ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, సాగర మిత్రాలు పాల్గొన్నారు.

వెస్ట్ ఆసియాలో విశాఖ మహిళ కష్టాలు

దయల్ 7995095799 కు ఫోన్ చేసి మొర తక్షణం స్పందించి ఆమెను నగరానికి రప్పించిన నగర పోలీస్ కమిషనర్

విశాలాంధ్ర - విశాఖక్రైమ్ : విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన తెలుగువాళ్లు కష్టాలు పడుతున్నారు. కొందరు అక్కడి పరిస్థితులు, యజమానుల వేధింపులు భరించలేకపోతున్నారు, మరికొందరు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు, ఇటీవల విశాఖలో భర్త, పిల్లలతో నివాసముంటున్న బాధిత మహిళ జీవనోపాధి నిమిత్తం గత జూలై నెలలో ఒప్పందం పై వెస్ట్ ఆసియా లోని ఒక దేశానికి వెళ్ళిన ఆమెతో ఒప్పందానికి మించిన అధిక పనులు చేయిస్తూ భాధలు పెడుతుండడంతో, అనారోగ్యానికి గురైన సదరు మహిళ తన కష్టాలను చెబుతూ సహాయం కొరకు ఏజెంట్ కు కాల్ చేసినా ఆమె నుండి స్పందన లేకపోవడం తో,దిక్కుతోచని స్థితిలో నగర పోలీసు కమీషనర్ ప్రజలకు తెలియజేసిన నెంబరుకు ꠲7995095799꠲ కాల్ చేసి,తన కష్టాలను చెబుతూ,తన సమస్యను మెసేజ్ రూపంలో తెలియజేసినది, వెంటనే స్పందించిన కమీషనర్ శంఖబ్రత బాగ్చి తనకు తెలిసిన సంబంధిత అధికారుల సహాయంతో సదరు బాధిత మహిళను అక్కడి ఇండియన్ ఎంబసీ వారి షెల్టర్ నకు పంపించి, తదుపరి అక్కడ వారు ఇచ్చిన వైట్ పాస్ పోర్ట్ తో ఆగస్టు -01 వ తేదిన బాధితురాలుని ఇండియా కు రప్పించి కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా చేర్చారు, ఈ సందర్భంగా అక్కడ చిక్కుకుపోయిన తన పట్ల స్పందించి తనను తమ కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన నగర పోలీస్ కమిషనర్ మరియు, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ చొరవకు తన ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖపట్నంలో అనధికారి ఏజెంట్లు గాని అలాగే విశాఖపట్నం ప్రజలను మోసం చేసిన ఏజెంట్లు గానీ ఎక్కడున్నా వారిపై చర్యలు తీసుకునే విధంగా సిపి ఆదేశాలు ఇవ్వడం జరిగినది, సిపి ఆదేశాల మేరకు విశాఖపట్నం నందు గల కొందరు అనధికార ఏజెంట్లను గుర్తించి, వారిపై యు /ఎస్ 10%ం%24 ఇమ్మిగ్రేషన్ యాక్ట్ -1983 మరియు ఇతర సంబంధిత సెక్షన్ల యందు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ, అలాగే విశాఖ నగర కమిషనరేట్ పరిధిలో విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే అనధికార ఏజెంట్లు పై గానీ , మధ్యవర్తుల పట్ల గానీ, అదేవిధముగా నకిలీ/అనధికార ఏజెంట్ల ద్వారా మోసాగింపపడ్డ బాధితులు గానీ, ఎక్కడ ఉన్నా నగర సిపి ఇచ్చిన నెంబరుకు ꠲7995095799꠲ ఫిర్యాదు చేసిన యెడల, వారిపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆదివాసి బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్న దాని కంటే.. ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని, ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ తో తరాలుకు ఆదర్శంగా ఉండాలని ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి , ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాలొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులు అయ్యి చాలా సాధించి, చరిత్రలో వారి కొరకు కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులైన మీరందరూ లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరగలమని అన్నారు. మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత వలన మాత్రమే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ముందుగా మనలో మార్పు ద్వారా సమాజ మార్పును కోరుకోవాలి అన్నారు. గిరిజన విద్యార్థుల చదువుతున్న పాఠశాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాల అందించే దిశగా ఈ ఏడాది ఆచరణ ప్రణాళిక ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమాజం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులైన మన పూర్వీకులను మనం గుర్తు చేసుకుని నివాళులర్పించు కుంటున్నామన్నారు. గిరిజనులను సైన్యముగా చేసుకుని అల్లూరి సీతారామరాజు పోరాడారన్నారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన విద్యార్థులు కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఆదివాసి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

పర్సన్ ఇంచార్జ్ ఆర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను కంప్యూటర్ డేటా ఎంటర్ కొరకు రైతులకు మరిన్ని సేవలు అందించుట కొరకు త్వరగా లోన్ ఇచ్చేది కొరకు రాష్ట్రమంతా సంఘాలను కంప్యూటర్ రైజుడ్ చేస్తున్నారు భూమి ఉన్న పతి రైతుకు సంఘం ద్వారా అప్పుల అందించాలని ప్రజలకు చేరువుగా ఉండడంతో మంచి ఉద్దేశంతో కార్యక్రమం చేపడుతున్నామని, ఆనందపురం సహకార సంఘ సభ్యులందరికీ ముఖ్య విజ్ఞప్తి నేటి వరకు చేరిన సభ్యులందరూ మీ యొక్క ఆధార్ కార్డు భూమి రికార్డు సంఘమునకు అందించవలసిందిగా, సంఘం ఆన్లైన్ చేసే ప్రక్రియలో భాగంగా అందజేయాలని కోరారు.

సకాలంలో బకాయిలు చెల్లించాలని నిరసన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ గాజువాక వడ్లపూడి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ వద్ద ఈరోజు ఉద్రిక్తత నెలకొంది రైల్వే నుండి బిసిఎల్ బీసీఎల్ నుండి సుమన్కంపెనీలు వర్క్‌ని కొనసాగిస్తున్నాయి. ఈ తుమన్ కంపెనీ యాజమాన్యం కాంట్రాక్టర్ల పట్ల స్థానికులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు సకాలంలో బకాయిలు చెల్లించకుండా మోసపూరిత ధోరణి అవలంబిస్తుందని అలాగే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన జీవో ప్రకారం వేతనాలు కానీ స్థానికులకు ఇక్కడ భూములు ఇచ్చిన నిర్వాసితులకు కర్మాగారంలో 75% స్థానికులకు ఉపాధి కల్పించాలని లేబర్ కమిషనర్ వచ్చి నోటీస్ బోర్డు అంటించినప్పటికిని దానిని లెక్కచేయకుండా బయటి రాష్ట్రాల నుండి తీసుకు వచ్చిన వారితో తక్కువ రేట్లకు పనిచేయుచుకుంటూ కాంట్రాక్టర్లకు పాతిక లక్షలు 50 లక్షలు బకాయి ఉన్నప్పటికిని చెల్లించకుండా నిర్లక్ష్య పూరిత సమాధానం చెబుతూ చాలా మొండిగా వ్యవహరిస్తుంది దీనిపై ప్రశ్నించిన కార్మికులను తొలగించటం తో పాటు వారిపై దౌర్జన్యం చేయటం తెలుగువారు అంటే చులకన భావంతో మాట్లాడటం చేయటంపై ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో తుమన్ కార్మికులను విధులలోకి వెళ్లకుండా అడ్డుకోవడం జరిగింది ఈ వ్యవహారంపై దువ్వాడ సీఐ మరియు సిఐటియు నాయకులు తుమ్మని యాజమాన్యంతో మాట్లాడి దీనికి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చి కార్మికులను విధులలోకి పంపడం జరిగింది ఇప్పటికైనా అహంకార పూరిత చర్యలు మానుకో పోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని కార్మికులు హెచ్చరించారు.

క్విట్ లిక్కర్ - క్విట్ డ్రగ్స్ - క్విట్ మహిళలపై వైలెన్స్ : ఐద్వా పిలుపు

విశాలాంధ్ర - పెందుర్తి : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పెందుర్తి జోన్ అద్వర్యంలో కార్మిక నగర్ ప్రాంతంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ ఆగస్టు 9,1942లో బ్రిటీష్ గవర్నమెంట్ కి వ్యతిరేకంగా క్విట్ ఇండియా అని భారతదేశ ప్రజలందరూ నినదించిన రోజు అని, చరిత్రలో ఈ రోజుకి చాలా ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. ఆ ఉద్యమం ఫలితంగానే 1947లో భారతదేశాన్ని బ్రిటిష్ వారు వదిలి వెళ్లాల్సి వచ్చిందని, ఇదే రోజు ఐద్వా కూడా ఒక నినాదం ఇచ్చిందని తెలిపారు. క్విట్ లిక్కర్ - క్విట్ డ్రగ్స్ - క్విట్ మహిళలపై వైలెన్స్ అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని భవిష్యత్తులో ఏర్పాటు చేసే నూతన మద్యం పాలసీలో మద్యం షాపులు నియంత్రించాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలను నియంత్రించాలని మద్యం, డ్రగ్స్ మాఫియాలు అరికట్టాలని డిమాండ్ చేసారు. యువత నిరుద్యోగ సమస్యతో బాధపడుతూ డ్రగ్స్‌కి అలవాటు పడిపోతున్నారని, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారని ఆవేదన వెలిగించారు. అలాగే డ్రగ్స్ మద్యం మత్తులో మహిళలపై హింసకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు బి.రమణి, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు మౌలాలి, సిఐటియు నాయకులు అప్పలనాయుడు, ప్రభుదేవా, ఈశ్వరరావు, పద్మ,మహాలక్ష్మి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగాలమ్మ ఆలయ నిర్మాణానికి బొడ్డేడ రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో మూలపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయానికి అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్,నాగ సుభాషిణి దంపతులు రూ. 50 వేలు విరాళంగా అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలపేట గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రూపశిల్పి పై పచ్చమూకలు దాడిని ఖండించిన జగ్గుపల్లి



విశాలాంధ్ర - తగరపువలస : నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామజాక న్యాయ మహాశిల్పం పై అదికార మదంతో పచ్చమూకలు చేసిన చీకటి దాడిని ఖండిస్తూ ఈరోజు తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద 1వ వార్డు వైసిపి పార్టీ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పాలిబిషేకం చేసి జైభీమ్ నినాదాలతో హెరారెత్తించారు. అనంతరం సామాజిక న్యాయ శిల్పం పై పచ్చమూకల చీకటి దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసులు పెట్టి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడిపై స్పందిస్తూ జగ్గుపల్లి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో ఒక వర్గానికో నాయకుడు కాదని ఆయన భారతదేశ పరిపాలనా వ్యవస్థ కు దశ దిశ నిర్దేశితమైన రాజ్యాంగ రూపశిల్పి అని,చదువుల రారాజు అయిన ఆ మహనీయుని గౌరవ స్మరణకై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బెజవాడ నడి ఒడ్డున రాష్టానికి తల మానికంగా నిలిచిన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ని నిర్మిస్తే దళితుల ఐక్యతను చూడలేని టిడిపి ప్రభుత్వం కనుసైగల్లో కొంత మంది పచ్చమూకలు ఉన్మాదంతో పెట్రేగిపోయి దాడి చేసి ధ్వంసం చేయడం ఇది యావత్తు దళిత సామాజిక వర్గంపై చేసిన దాడి అని,టిడిపి ప్రజా ప్రతినిధులుగా పిలువబడిన వారు సైతం దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు. అధికారం లోకి వస్తే దళితులకు గుండు కొట్టిస్తాం అని అనిన సందర్భాలు ఉన్నాయని, రాష్టానికి హోంశాఖ మంత్రి గా దళిత మహిళే ఉన్నారు మీరు రాజ్యాంగ రూపశిల్పి శిల్పం పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు, జీ.వి రమణ, పందిరి విజయ్ కుమార్, సిమ్మల ప్రశన్న తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార బిస్కెట్ 'సూపర్ ఎగ్ - మిల్క్' బిస్కెట్‌ను విడుదల చేసిన ఐటిసి సన్‌ఫీస్ట్

విశాలాంధ్ర - విశాఖపట్నం : పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫిస్ట్ ఈ పరిజ్ఞానం ఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుంటూ, ఐటిసి సన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ %ం% మిల్క్ బిస్కెట్‌ను 'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. తమ వినియోగదారులకు 'గుడ్ ఫర్ యు ' ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ యొక్క బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్, సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు.

అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలి

విశాలాంధ్ర - పెదగంట్యాద : అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందాలని దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్‌పిఎస్) నాయకులు పెద పూడి దుర్గా రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు లో ఎస్సీ వర్గీకరణ పై అనుకూలంగా తీర్పు రావడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఎస్సీలలో అనేక మంది అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నారని , వారికి రిజర్వేషన్ ఫలాలు అందితే వారి జీవితాలు బాగుపడ తాయని అన్నారు . ఎం.ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నిరంతర కృషి, 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యిందని అన్నారు . ఈ నెల 13 న మంద కృష్ణ మాదిగ డిల్లీ నుంచి హైదరాబాద్ రానున్నారని ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయని అన్నారు.

జగన్నాధపురం మండల పరిషత్ పాఠశాల ఛైర్మన్‌గా సారిక గణేష్ ఏకగ్రీవం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పిల్లల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో స్కూల్ మేనేజ్మెంట్ ఛైర్మన్గా సారిక గణేష్, వైస్ ఛైర్మన్‌గా బంక శ్రావణి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందక పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పల రాజు, చందక తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి శంకర్, చందక పంచాయతీ జనసేన అధ్యక్షులు మతికాన ఆదినారాయణ, గ్రామ పెద్దలు మతికాన జట్ల నాయుడు రెడ్డి అప్పలనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులలో నిబంధనలు ఎప్పుడూ కరువే

విశాలాంధ్ర - ఆనందపురం : పెట్రోల్ బంకులలో వాహనదారులకు మెరుగైన సేవలు అందించి నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించాలని పలు నియమాలు ఉన్న పెట్రోల్ బంక్ యాజమాన్యులు అందుకు విరుద్ధంగా నామమాత్రపు బోర్డులు ఏర్పాటు చేసి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని వాహనదారులు వాపోతున్నారు. ప్రతి బంకులోను వాహనదారులకు గాలి చెకింగ్ మంచినీళ్లు, మహిళలకు మరుగుదొడ్లు, కల్పించవలసిన బంకులు నామమాత్రపు బోర్డులు తప్ప సౌకర్యాలు కనిపించడం లేదు ఈ విషయమై పలుసార్లు వాహనదారులు బంకు యాజమాన్లతో ఘర్షణలు పడిన ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అంటూ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జెసి ఎంటర్ ప్రైజెస్ పెట్రోల్ బంకులో వాహనదారులు మంచినీళ్ల కోస మని నీల ట్యాంక్ వద్దకు వెళ్తే చిన్న డ్రమ్ములో నీరు పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా గ్లాసులో చీమలు రావడంతో డ్రం కప్పు పైకెత్తి చూడగా నీటిలో చీమలు పురుగులు దర్శనమిచ్చాయి దీంతో లెత్తిన వాహనదారులు స్థానిక సిబ్బందిని అడగగా పొరపాటు అయిందంటూ కప్పివుచ్చుకున్నారు. ఈ విషయమై వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. బంకులు వద్ద గాలి పంపు బోర్డు మాత్రమే దర్శనాలు ఇస్తున్నాయని సిబ్బంది లేక గాలి పెట్టడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా కేంద్రంలోని ఎంవిపి కాలనీ ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఉదయం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి వసతులపై విద్యార్థుల. తో మాట్లాడారు . హాస్టళ్లలోని వసతుల పట్ల, అధికారులు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. బియ్యం స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ భోజన మెనూను కచ్చితంగా పాటించాలని లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం నాణ్యతా విషయంలో కచ్చితంగా ఉండాలని, విద్యార్థులకు ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులకు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని కలసి నఉక్కు అధికారులు సంఘం



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు అధికారుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కాటం చంద్ర రావు , ప్రధాన కార్యదర్శి కే వి డి ప్రసాద్ కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ గారిని కలసి విశాఖ ఉక్కు ప్రస్తుతం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని వివరించారు.. తక్షణమే కేంద్రం సహాయం చేయకపోతే విశాఖ ఉక్కు పూర్తిగా మునిగిపోతుందని తీవ్రమైన ముడి పదార్థాల కొరతను ఎదుర్కొంటున్నామని ప్రస్తుతం నడుస్తున్న రెండు ఫర్నేసులు కూడా నడపలేని స్థితికి కర్మాగారం వచ్చిందని వివరించారు. తక్షణ సహాయంగా ఎన్ఎండిసి కిరణ్డోల్, బచెలి గనుల నుంచి ఇనుప ఖనిజం ప్రతిరోజు ఆరు రేకులు సరఫరా చేయాలని కనీసం ఆరు నెలల పాటు క్రెడిట్ ఫెసిలిటీ ఎన్ఎండిసి నుంచి ఇప్పించాలని కోరారు.అలాగే ఎన్ఎండిసి కి 1167 ఎకరాల భూమి లీజుకు ఇచ్చి బదులుగా 1500 కోట్ల ఆర్థిక సాయం చేయించాలని, బ్యాంకులో నుంచి వర్కింగ్ క్యాపిటల్కు మూడు వేల కోట్ల రూపాయల అప్పు ఇప్పించే విధంగా కేంద్ర ఆర్థిక శాఖ నుంచి లెటర్ ఆఫ్ కంఫర్ట్ ఇప్పించాలని, గతంలో వాజ్పేయి ప్రభుత్వం ఇచ్చినట్లుగా 3100 కోట్ల రూపాయలను ప్రిఫరెన్స్ షేర్లుగా ఇప్పించాలని, సెయిల్ నుంచి కొకింగ్ కోల్ అప్పు గా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పదోన్నతులు లేనందున పెద్ద సంఖ్యలో యువ అధికారులు విశాఖ ఉక్కును వదిలి వెళ్ళి పోతున్నారన్నారు. విశాఖ ఉక్కు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో తిరిగి విలీనం చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.

బిల్డర్‌ను నిలువున ముంచిన మీడియా బ్రోకర్లు...

పేదల ఇళ్ల నిర్మాణం పై అక్రమ వసూళ్లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మీడియా బ్రోకర్లను నమ్ముకుంటే ఏమవుతుందో 29 వార్డు లో జిల్లా పరిషత్ సమీపంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల ఎదురుగా ఉన్న ఓ బిల్డర్ పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. సరిగ్గా పది రోజులు క్రితం ఇద్దరు మీడియా బ్రోకర్లు బిల్డర్ దగ్గరికి వెళ్లి మీరు నిర్మిస్తున్న అదనపు అంతస్తుకు మీడియా నుండి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని చెప్పి ఐదు లక్షల నొక్కేశారు. ఇంకేముంది బిల్డరు హ్యాపీగా తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. రెండు రోజుల క్రితం బిల్డర్ కు జరగవలసిన నష్టం అంతా జరిగిపోయింది. దీంతో బిల్డర్ లబోదిబోమంటున్నాడు.. ఇద్దరం బ్రోకర్లు ఈ మోసానికి పాల్పడ్డారు. ఇందులో ఒకడు గతంలో ఓ పత్రికలో ఫోటోగ్రాఫర్ గా పనిచేశాడు.ప్రస్తుతం ఏ పత్రికలో, చానల్లో పనిచేయడం లేదు. ఏదో ఒక పత్రిక, చానల్ పేరుతో చెప్పుకొని అక్రమ నిర్మాణాల దగ్గరికి వెళ్లి డబ్బు గుంజుతుంటాడు. మరో బ్రోకర్ స్వర్ణ భారతి స్టేడియం ఎదురుగా ఉంటాడు. ఇద్దరూ కలిసి చేసిన మోసంపై మీడియాలో చర్చ జరుగుతుంది. మీడియా మేనేజ్మెంట్ ముసుగులో కొంతమంది నగరంలో బిల్డర్లు దగ్గరికి వెళ్లి 5 నుండి పది లక్షల వరకు నొక్కేసి పరారవుతున్నారు .ఆ తర్వాత బిల్డర్లు బ్రోకర్లకి ఫోన్ చేసినా వారి ఎత్తడం లేదు. మీడియా బ్రోకర్ల పట్ల బిల్డర్లు, జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతున్నారు. కొంతమంది మీడియా ముసుగులో నగరంలో ఏ చిన్న నిర్మాణం జరిగిన వాలిపోయి, ఫోటోలు తీసి, టౌన్ ప్లానింగ్ అధికారుల అవతారం ఎత్తి, కూల్చివేసేస్తాం అంటూ నిర్మాణదారుల్ని బెదిరిస్తున్న సంఘటనపై కూడా ఫిర్యాదులు అందుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలు తమ సొంత ఇల్లును నిర్మించుకోవాలంటే ఈ మీడియా బ్రోకర్ల బాధ భరించలేకపోతున్నామని, వాట్సప్ పేపర్ల పేరుతో ఇస్తారా ఫుల్ పేజీ కథనాలు రాసి బెదిరింపులకు దిగుతున్నారని అనేకమంది భవన యజమానులు లబోదిబోమంటున్నారు. ప్రజల సమస్యల కన్నా బ్లాక్మెయిలింగ్ వార్తలతో అధికారులను భవన యజమానులను బెదిరింపు చర్యలకు దిగుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ను, జివిఎంసి కమిషనర్ ను ఆశ్రయిస్తామని కొంతమంది భవన యజమానులు తెలియజేస్తున్నారు.

వీధి దీపాల నిర్వహణపై జివిఎంసి కమిషనర్ ఆగ్రహం..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జివిఎంసి ప్రధాన ఇంజనీరు వినయ కుమార్ తో కలిసి నగరంలో రాత్రి చీకటి పడిన తరువాత వీధి దీపాల నిర్వహణపై సూక్ష్మ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.ఒ.సి. నందు స్క్రీన్ పై పలు జంక్షన్లను పరిశీలిస్తూ నగరంలో వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని, ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారంటూ అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఇది ప్రధాన సమస్యగా నగరంలో తలెత్తి ప్రజల నుండి వీధి దీపాలు వెలగడం లేదని ప్రత్యేకంగా పిర్యాదులు వచ్చే వరకు వేచి చూడకుండా నిత్యం వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకులకు ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణకు నగరంలో సీసీఎంఎస్ బాక్సులు 5965 ఉండగా 5898 బాక్సులు పనిచేస్తున్నాయని, 68 బాక్సులు పనిచేయడం లేదని తద్వారా 3600 వీధి దీపాలు వెలగలేనట్టు నేడు సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా కమీషనర్ గుర్తించి బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వీధిలైట్లు సంపూర్ణంగా వెలగాలని ఆ దిశగా విధులు నిర్వహించాలని బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించాలని ప్రధాన ఇంజనీర్ కు కమీషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో కార్య నిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు, బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందికి నూతన కిట్ బాక్స్‌లు అందజేసిన నగర పోలీసు కమిషనర్



విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : నగర పోలీసు కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రాంగణము సందర్శించినపుడు సిబ్బందికి సిపి ఇచ్చిన 7995095799 నెంబరుకు కొన్ని వినతులు రావడంతో, అందులో మొదటి ప్రాధాన్యత గా నగర పోలీసు ఉన్నతాధికరుల సమక్షంలో సిబ్బందికి కొత్త కిట్ బాక్స్‌లు అందించారు. వినతులలో భాగంగా పాడైపోయి అధ్వాన్న స్థితిలో ఉండి, వినియోగించలేని విధముగా ఉన్న మరుగుదొడ్లను పునర్నిర్మించి ప్రారంభించారు, ప్రస్తుతం వినియోగిస్తున్న హ్యాండ్ కఫ్స్ వదులుగా ఉండి, వినియోగానికి సరిగ్గా లేవని, కొత్త హ్యాండ్ కఫ్స్ ఇప్పించమనే వినతి తో కొత్త హ్యాండ్ కఫ్స్ మంజూరు చేసి వారికి అందజేసారు. ఈ సందర్భముగా సిపి మాట్లాడుతూ సిబ్బందికి సౌకర్యాలు అధికారులకు ఇష్టమైనవి కాకుండా వారు కోరిన విధముగా చేయక పోతే వారికి ఆ పని యొక్క లాభాలు అందకపోవచ్చునీ సిబ్బంది తమ సమస్యలు ఇతర సౌకర్యాల విన్నపాల కోసం 7995095799 నంబరుకు తెలియజేస్తే దాని ప్రకారం ఆయా వసతులు కల్పించడం జరుగుతుందని తద్వారా సిబ్బంది ఎటువంటి ఇబ్బంది పడకుండా మరింత సమర్థవంతముగా విధులు నిర్వహించడానికి దోహద పడుతుందని సీపీ అన్నారు, ఈ సందర్భంగా తమ సంక్షేమంనకు పెద్ద పీట వేస్తూ తమకు సదరు వసతులు సకాలంలో అందించడం పట్ల సిబ్బంది నగర కమీషనర్ కు తమ ధన్యవాదాలు తెలియజేశారు.